## క్లుప్తంగా

### ఎమ్మెల్యే పరామర్శ

**జి.సిగడాం:** చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎందువ మురళీ తండ్రి సూర్యనారాయణ ఇటీవల మృతి చెందారు. దీంతో మురళీ కుటుంబాన్ని ఎచ్చెర్ల ఎంఎల్‌ఎ గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం పరామర్శించి సంతాపం తెలియజేశారు. స్థానిక సర్పంచ్ భూపతి సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డొల వెంకటరమణ, న్యాయవాది డొల కిరణ్‌కుమార్ ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

### ముద్దాడలో సత్యసాయి గ్రామ సేవ



భక్తులకు సత్యసాయి పటాలను అందజేస్తున్న దృశ్యం

**ఎచ్చెర్ల క్యాంపస్:** ముద్దాడ గ్రామంలో శ్రీకాకుళం సత్యసాయి పెద్దమందిరం, సాయిబృందావనం ఆధ్వర్యంలో శుక్రవారం సత్యసాయి గ్రామ సేవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రత్యేక ఆరాధన, ర్యాలీ చేశారు. సత్యసాయి సేవాసంస్థ ద్వారా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సత్యసాయి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు. ప్రతినిధులు లక్ష్మణరావు, రత్నాల నరసింహమూర్తి పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు నీలిమ



నీలిమను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, వైద్యులు

**శ్రీకాకుళం:** కాకినాడలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీలకు శ్రీకాకుళం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రథమ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థిని డి.నీలిమ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రావి వెంకటాచలం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నీలిమను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ సునీల్ నాయక్, స్పోర్ట్స్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ జయరాజ్ పాల్గొన్నారు.

### తగ్గిన నీటి ప్రవాహం

**ఎచ్చెర్ల క్యాంపస్:** నారాయణపురం కుడికాలువలో నీటి ప్రవాహం తగ్గింది. దీంతో సాగునీటికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎండలు తీవ్రంగా ఉండటం, వర్షాలు అనులించక పోవటంతో పంటలకు సాగునీటి కొరత సమస్యగా మారింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. తోటపాలెం, కొత్తపేట, ముద్దాడ, ధర్మవరం, ఓలేటి అగ్రహారం, బొంతలకోడూరు, పొన్నాడ గ్రామాల్లో సాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

### జిల్లా బార్ అసోసియేషన్ నిరసన



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** పెంచిన సంక్షేమ నిధి స్టాంపు రుసుం ఉపసంహరించాలని, లేకుంటే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. సంక్షేమ నిధి స్టాంపుల రుసుంను ఒక్కసారిగా రూ.20కు పెంచడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను శుక్రవారం బహిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి జిల్లా కోర్టు ప్రధాన గేటు వద్ద నిరసన తెలిపారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వెనుక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు.

### వృద్ధులకు పండ్లు పంపిణీ

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు శుక్రవారం జిల్లా కోర్టు వెనుక ఉన్న ఖ్యాతి వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాది బెజ్జిపురపు ఫల్గుణరావు, గేదెల ఇందిరా ప్రసాద్, ఖ్యాతి ఫౌండేషన్ నిర్వాహకులు శ్రావణి పాల్గొన్నారు.

# ఆధునిక వసతులతో ప్రజావైద్యం



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: వైద్య శిబిరాన్ని సందర్శిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



లావేరు: తామాడలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో విద్యార్థికి కళ్లద్దాలు తొడుగుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: కోటపాలెంలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న కిరణ్‌కుమార్

**శ్రీకాకుళం (పీఎన్ కాలనీ):** ఆధునిక వసతులతో ప్రజావైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక ఎస్వీడీ కన్వెన్షన్ సెంటర్‌లో కిల్లిపాలెం -2 గ్రామ సచివాలయానికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పట్టణ వైఎస్సార్ సీపీ నేత మండవిల్లి రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. గ్రామాల్లో వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాగా పనిచేస్తేనే ప్రభుత్వానికి పేరు వస్తుందని, కరోనా వేళలోనూ వైద్య ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. తాను కూడా కరోనా సోకిన వెంటనే ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందానని, ప్రజావైద్యంపై నమ్మకం పెంపొందించేందుకే అలా చేశానని చెప్పారు. విద్య, వైద్య రంగాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు మరే రాష్ట్రంలోను ఇవ్వడం లేదని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు వైద్యాన్ని చేరువ చేసేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పట్టణ ప్రజల కోసం అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేషు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు కొండల గణేష్, బరాటం సంతోష్, అప్పన్నస్వామి, పూడి కమల, ఆశాదీపిక తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: అలికాంలో జగనన్న సురక్ష వైద్య శిబిరం

**శ్రీకాకుళం రూరల్:** ప్రజల ఆరోగ్య సంరక్షణే జగనన్న సురక్షని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. అలికాం గ్రామంలో శుక్రవారం జరగన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 481 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనువాసరావు, జెడ్పీటీసీ రుప్పదివ్య, పార్టీ నాయకులు రంది వాసుదేవరావు, గంగు నరేంద్రకుమార్, రంది పాపారావు, బొబ్బాది చంద్రమౌళి, గొండి బారికవాడు, ఓటువల్లి కృష్ణ, నీలాద్రి, పంచాయతీ కార్యదర్శి మొదలవలస శ్యామ్ సుందరావు తదితరులు పాల్గొన్నారు.

**గార:** ప్రజల వద్దకే వైద్యం అందించేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం వత్సవలస పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, ఎంపీడీఓ సంజీవ రమణయ్య, తెనుకోటి అప్పారావు, పార్టీ మండలాధ్యక్షుడు పీస గోవిందరాజులు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు.



గార: నేత్ర పరీక్షలను పరిశీలిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

**పేదల ఆరోగ్యానికి భద్రత**

**లావేరు:** పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించడం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. తామాడ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. మురపాక పీహెచ్‌సీ వైద్యులు సౌమ్య, జగదీష్, మౌనిక, రిమ్స్ ఆస్పత్రికి చెందిన పలు విభాగాల వైద్యులు 285 మందికి వైద్య తనిఖీలు చేసి మందులు అందజేశారు. ఎంపీడీవో కె.సురేష్‌కుమార్, పంచాయతీ అధికారి వి.విశ్వేశ్వరరావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలక్రిష్ణ, జడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, లావేరు పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, తామాడ మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు పాల్గొన్నారు.

**వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జి.సిగడాం:** జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. మెట్టవలసలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీవో కె.నిర్మల, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డొల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, వైద్యాధికారులు పొన్నాడ హరితాశ్రీ, ప్రతిష్ట శర్మ తదితరులు పాల్గొన్నారు.

**పొన్నాడలో..**

ఎచ్చెర్ల క్యాంపస్ పొన్నాడ-2 గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరో గ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సందర్శించారు. రోగుల గుర్తింపు, వైద్య సేవలు, పరీక్షలు, మందులు అందజేత వంటి అంశాలపై వైద్య సిబ్బందితో చర్చించారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఎస్ఎం పురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, సర్పంచ్ నేటింటి యమున, ఎంపీటీసీ సభ్యులు అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి, స్థానిక నాయకుడు నేటింటి నీలం, వైద్యులు శేషగిరి, స్వాతి పాల్గొన్నారు.

**కోటపాలెంలో..**

**రణస్థలం:** ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా చేయి పట్టుకుని జగనన్న ప్రభుత్వం నడిపిస్తోందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. కోటపాలెంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించి మాట్లాడారు. పాతర్లపల్లి పీహెచ్‌సీ వైద్యుడు క్రిష్ణ చైతన్య మాట్లాడుతూ.. 311 మందికి వైద్య పరీక్షలు చేశామన్నారు. 75 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 35 మందికి కళ్లద్దాలు అందించినట్టు చెప్పారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, కోటపాలెం సర్పంచ్ గొర్లె జగదీష్, గ్రామ నాయకులు గొర్లె తిరుపతినాయుడు, చౌదరి రాము, జోగ శ్రీనివాసరావు, శశి భూషణ్‌రావు ఉన్నారు.

## చదువుతోనే లక్ష్యసాధన



మాట్లాడుతున్న డాక్టర్ దానేటి శ్రీధర్

**శ్రీకాకుళం న్యూకాలనీ:** నిర్దేశించుకున్న లక్ష్యసాధన చదువుతోనే సాధ్యపడుతుందని ప్రముఖ గైనకాలజిస్ట్, వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో శుక్రవారం 'ప్రెషర్స్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఇటువంటి వేడుకలతో విద్యార్థుల్లో స్నేహభావం పెరుగుతుందన్నారు. అనంతరం స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ పేడాడ నీలిమ, వైస్ ప్రెసిడెంట్ ఆర్.కావ్యాంజలి, సెక్రటరీ కె.రజిత, ట్రెజరర్ వీ.దేవిప్రసన్నల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



నృత్యప్రదర్శనతో ఆకట్టుకుంటున్న విద్యార్థినులు

## ఘనంగా దసరా ఉత్సవాలు



బాణాలతో వీధుల్లో సందడి చేస్తున్న విద్యార్థులు

**లావేరు:** పెదలింగాలవలస ప్రభుత్వ పాఠశాలలో దసరా ఉత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఉత్సవ నిర్వహణకు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు లుకలాపు అప్పలనాయుడు సహకరించారు. పిల్లలందరూ బాణాలను పట్టుకొని దసరా పాటలు పాడుతూ గ్రామంలో సందడి చేశారు. హెచ్ఎం బి.గణపతి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, జయలక్ష్మి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతోనే విద్యాప్రగతి



మాట్లాడుతున్న నారాయణరావు

**ఎచ్చెర్ల క్యాంపస్:** తల్లిదండ్రుల సహకారంతోనే విద్యా ప్రగతి సాధ్యమని ముద్దాడ బీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తమ్మినేని నారాయణరావు అన్నారు. శుక్రవారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఫ్ఏ పరీక్ష మార్కులపై విద్యార్థి కేంద్రంగా సమీక్షించారు. వెనుక బడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు కోడి పాత్రుని కొండయ్య, భవాని పాల్గొన్నారు.

## శరన్నవరాత్రులకు ఏర్పాట్లు

**ఎచ్చెర్ల క్యాంపస్:** కుశాలపురం సింహద్వారం సమీపంలోని దుర్గామహేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కంచరాపు రాజారావు తెలిపారు. ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి రోజు ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఉంటాయని.. భక్తులు విరివిగా పాల్గొనాలని కోరారు.



దుర్గామహేశ్వరీదేవి అమ్మవారు

**లలితాదేవికి ప్రత్యేక పూజలు**

**ఎచ్చెర్ల క్యాంపస్:** కేకేపేట గ్రామంలోని లలితాదేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారికి అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

**ఉమాజఠలేశ్వరునికి అభిషేకాలు**

**శ్రీకాకుళం కల్చరల్:** నక్కవీధిలోని ఉమాజఠలేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు అశ్వినీకుమార్, మహేష్‌ల ఆధ్వర్యంలో స్వామివారికి క్షీరాభిషేకాలు, పసుపు, కుంకుమలతో అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 24 వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.

**ఘనంగా మహా లింగార్చన**



**అరసవల్లి:** అరసవల్లి సూర్యనారాయణ స్వామి సన్నిధిలో మాసశివరాత్రి మహా పర్వ శివ పంచాయతన సహిత మహా లింగార్చన శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ అనివేటి మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఇప్పిలి సాందీప్ శర్మ ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు.

**'మాతృ మరణాలు జరగకూడదు'**

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** మాతృ మరణాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మాతృ మరణాల నివారణపై శుక్రవారం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ శాంతిశ్రీ, అదనపు డీఎంహెచ్ఓ అనూరాధ పాల్గొన్నారు.

## ఘనంగా దసరా సంబరాలు



**శ్రీకాకుళం న్యూకాలనీ:** అరసవల్లి రోడ్డులోని ఉన్న శర్వాణి విద్యాలయంలో శుక్రవారం విజయదశమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకుడు అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ చెడుపై మంచి విజయానికి సూచికగా దసరా పండగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం డాక్టర్ కె.రేఖ, కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, ఎ.రమాలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 400 ఎకరాలకు సాగునీరు



ఇరిగేషన్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు

**శ్రీకాకుళం రూరల్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు చొరవతో 400 ఎకరాల పంట పొలాలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. కల్లేపల్లిలో ఇటీవల కొంతమంది రైతులు నీరు అందడం లేదని మాకుమ్మడిగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ విషయమై శుక్రవారం యువనేత వారి వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి రెండు రోజుల్లోగా నీరు అందించేలా ఏర్పాటు చేయించారు. ఈయన వెంట సర్పంచ్ గంగు నరేంద్రకుమార్ ఉన్నారు.

# గ్రామ స్వరాజ్యమే సీఎం జగన్ లక్ష్యం



హెల్త్ క్లినిక్ శిలాఫలాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

**జి.సిగడాం:** గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఎచ్చెర్ల గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి పేదోడుకి అన్ని విధాలుగా సంక్షేమ పథకాలతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించారని చెప్పారు. పెంట గ్రామంలో నూతనంగా నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 75 ఏళ్ల క్రితం గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని ఇప్పుడు చూస్తున్నామన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యా సంస్థలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. వలంటీర్ వ్యవస్థ, గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాల నియామకంతో ఇతర రాష్ట్రాల ప్రజలంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు పున్నాన సోనియా, బత్తుల స్వాతి, ఎంపీటీసీ సభ్యురాలు మక్క శ్రీలత, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, మండల జేసీఎస్ కన్వీనర్ డొల వెంకటరమణ జిల్లా సభ్యులు పిల్లల శివకుమార్, వైస్ ఎంపీపీలు తోలేటి వెంకటరావు, మీసాల రాంబాబు, బాలి అప్పలసూరి, డీఈఈ సీతంనాయుడు, ఏఈఈ శ్రీవల్లి, వైద్యులు బి.యశ్వంత్, నాయుకులు పున్నాన అక్కలనాయుడు, శ్రీనివాసరావు, చంద్రరావు, విక్రం కోటిబాబు, పల్లేటి సన్యాసిరావు, దకర సురేష్, పాండుబాబు, మల్లిబాబు పాల్గొన్నారు.

# విద్యతోనే విజ్ఞానం సాధ్యం



వయోజనలకు పుస్తకాలు అందజేస్తున్న అధికారులు

**ఎచ్చెర్ల క్యాంపస్:** పొన్నాడ గ్రామంలో వయోజన విద్యా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వయోజన విద్యాశాఖ సహాయ సంచాలకులు టి.వైకుంఠరావు మాట్లాడుతూ.. గ్రామాల్లోని వయోజనల్లో నిరక్షరాస్యత ఉండకూడదన్నారు. గ్రామ సచివాలయం యూనిట్‌గా వలంటీర్ల ద్వారా ఇంటింట సర్వే నిర్వహించి నిరక్షరాస్యులను గుర్తించనున్నట్లు చెప్పారు. విద్యతోనే విజ్ఞానం సాధ్యమన్నారు. మరో పక్క గ్రామాల్లో డ్రాపౌట్‌లు నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సర్పంచ్ నేటింటి యమున, ఎంపీటీసీ సభ్యులు అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి, స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పంచిరెడ్డి కృష్ణారావు, వయోజన విద్య సహాయ ప్రాజెక్టు అధికారి బాలచందర్, సూపర్‌వైజర్ రమణమ్మ పాల్గొన్నారు.

## సజావుగా మండల అభివృద్ధి సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ అంబటి నిర్మల

**శ్రీకాకుళం రూరల్:** స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ అంబటి నిర్మల అధ్యక్షతన మండల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. 26 శాఖలకు సంబంధించి సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి మాట్లాడుతూ 90 శాతం మంది రైతులకు ఈకేవైసీ పూర్తయ్యిందన్నారు. 15,912 ఎకరాల్లో పంటల వివరాలు నమోదు చేశామన్నారు. ఎంపీటీసీ కనుగుల అప్పలనాయుడు మాట్లాడుతూ ఉపాధి గ్రామసభల తీర్మానం ఏకపక్షంగా జరుగుతోందని, అందరికీ ఉపయోగపడేలా పనులు గుర్తించాలన్నారు. ఎస్ఎస్‌వలన పంచాయతీలో విద్యార్థులు తక్కువగా ఉన్నారని, పదో తరగతిలో సరైన ఫలితాలు రావడం లేదని సర్పంచ్ కంచు వసంతరావు ఎంఈఓ కృష్ణారావును ప్రశ్నించారు. జలజీవన్ మిషన్ ద్వారా రాగోలు పరిసర ప్రాంతంలో ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేసినా పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదని సర్పంచ్‌లు గేదెల చెంగల్వారావు, చిట్టి రవి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, ఎంపీడీఓ శిమ్మ రామ్మోహన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయాన్ని వివరిస్తున్న మాస్టర్ ట్రైనర్ కృష్ణ

**రణస్థలం:** ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కూరగాయలను పండించి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కంబాపు కృష్ణ తెలిపారు. కొండములగాం ఆదర్శ పాఠశాలలో ఐదు సెంట్ల విస్తీర్ణంలో సహజ సిద్ధమైన వనరులతో కూరగాయల సాగు ఏలా చేయాలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ పి.శ్రీధర్, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.